పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఒకటి, ఆరో తరగతుల్లో ప్రవేశాలు పెరగాలి..

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..**



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూన్ 29 :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి, ఆరో తరగతుల్లో ప్రవేశాలు పెరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖాధికారులను ఆదేశించారు.
గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 1, 6వ తరగతుల్లో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, విద్యార్థులు చేరేలా శ్రద్ధ కనబరచాలని అన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు,ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, వీఆర్ఓల సహకారం తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రవేశాలన్ని ఈ డ్రైవ్ ద్వారా భర్తీ కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో పాటు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, షూస్, నోట్ బుక్స్ తదితర సామాగ్రి కిట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా తల్లికి వందనం కింద రూ.15వేలు ప్రభుత్వం మంజూరు చేస్తోన్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇన్ని వసతులు, లబ్దిని చేకూర్చే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు ప్రతీ ఏటా పెరగాలని, ఆ దిశగా తల్లితండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ( పెన్ ) కేటాయించాలని, ఆ నెంబరు ఉంటేనే విద్యార్థి రిజిస్టర్ అయినట్లవుతుందని తెలిపారు. తద్వారా తల్లికి వందనం వర్తిస్తుందని, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు పొందాలని, లేనియెడల వాటికి దరఖాస్తు చేయించి పెన్ పొందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిల్లో జూలై 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలని అన్నారు.
ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్, ఐసీడిఎస్ పీడీ డా. టి.కనకదుర్గ, మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీకే వీధి మండల కేంద్రంలో ఉత్కళ్ హాస్టల్ పునఃప్రారంభం





**పేద బాలికల విద్యకు మద్దతుగా మహత్తర పరిణామం**

**గూడెం కొత్త వీది,పెన్ పవర్, జూన్ 29:**గత రెండు దశాబ్దాలుగా గూడెం కొత్తవీధి మండల పరిధిలోని మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన పేద బాలబాలికలకు ఉచిత వసతిని అందిస్తూ, విద్యాభ్యాసంలో వారికి తోడుగా నిలుస్తున్న ఉత్కళ్ హాస్టల్స్ మరోసారి తమ సేవారూపాన్ని కొనసాగించనున్నాయి.గత సంవత్సరం స్థానిక మండల అధికారుల సూచనల మేరకు ఈ హాస్టల్స్ తాత్కాలికంగా నిలిపివేయబడినప్పటికీ, ఈ ఏడాది మళ్లీ సంబంధిత ప్రభుత్వ అనుమతులను పొంది హాస్టల్స్ పునఃప్రారంభించబడ్డాయి. ఇందుకు సహకరించిన మండల, జిల్లా అధికారులు, తల్లిదండ్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంవత్సరం కూడా పేద కుటుంబాల బాలికలకు ఐదు సంవత్సరాల పాటు ఉచిత వసతి, భోజనం తదితర సదుపాయాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉత్కల్ సంస్థ కార్యవర్గ సభ్యులు రాఘవరావు, నెల్లూరి ఆనందరావు,ఆంటోని,ఎసి డేవిడ్,గెమ్మెలి సుందరావు, పాస్టర్ వంతల పద్మాకరరావు, పాస్టర్ వసపరి తిమోతి, జాన్ మార్క్,భూపతి పాస్టర్ ఆధ్వర్యంలో హాస్టల్ పిల్లల కోసం ప్రత్యేకంగా భోజన సదుపాయం ప్రారంభించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఇది గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఒక గొప్ప అడుగు. పేద పిల్లల భవిష్యత్తును పరిరక్షించేందుకు ఈ విధమైన సేవలు అద్భుతమైన ఆదర్శంగా నిలుస్తున్నాయి అని పలువురు అభిప్రాయపడ్డారు.

# వైసిపి అరాచక రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టండి : టిడిపి



**గాజువాక పెన్ పవర్ జూన్ 29:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా రంజకమైన పరిపాలన చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి ఓదార్పు పేరుతో శవ రాజకీయాలకు పాల్పడుతున్నారని. ప్రతిపక్షాలు చేస్తున్న చౌకబారూ రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు . గాజువాక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించి పెట్టుబడి పెట్టాలని చూస్తున్న పారిశ్రామికవేత్తల్ని భయాందోళన చేయాలని జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారు అని అన్నారు. వైసిపి నాయకులు ఎన్ని డ్రామాలు అడిగినా రాష్ట్రంలో బ్రతికి బట్ట కట్టలేరన్నారు. ఏడాది పాలల్లో అభివృద్ధి మరియు సంక్షేమం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి పెద్దాడ సోమినాయుడు. జిల్లా బీసీ సెల్ కార్యదర్శి శ్రీ ముసిరి.శ్రీనివాస్ రావు. దొమ్మేటి పెరిమాలు..కడవల రమణ, పెదపూడి అప్పలస్వామి, యల్లంకి రమణ, కదిరిపోల్ రాజు. దుమ్మిడి సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.వి.నగర్‌లో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు







**ఎస్ఐ అప్పలసూరి సత్వర చర్యతో రాకపోకలు పునరుద్ధరణ**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఆర్.వి.నగర్‌లో శనివారం రాత్రి కురిసిన గాలి వాన తీవ్ర ప్రభావం చూపింది. అంతర్రాష్ట్ర రహదారిపై ఓ భారీ వృక్షం కూలిపోవడంతో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.విషయం తెలిసిన వెంటనే గూడెం కొత్త వీధి ఎస్ఐ అప్పలసూరి సంఘటన స్థలానికి చేరుకొని, తన చొరవతో జెసిబిని ఏర్పాటు చేసి వృక్షం తొలగింపు పనులను పర్యవేక్షించారు. వేగంగా స్పందించిన అధికారులు, చెట్టును తొలగించి రోడ్డును క్లియర్ చేశారు. దీంతో వాహన రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి.ఈ ఘటనలో ఒక విద్యుత్ స్తంభం కూడా కూలిపోయింది. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు ప్రారంభించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారుల వేగవంతమైన చర్యలకు స్థానికులు అభినందనలు తెలుపుతున్నారు.ప్రజా సేవలో ముందుండే పోలీసులకు మరియు విద్యుత్ శాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.




# గిరిజన రేషన్ డీలర్స్ కష్టాలు.





- మూట మూస్తే గాని పూట గడవని బ్రతుకులు.
- కలసిలుగా మారిన గిరిజన డీలర్స్

**దుంబ్రిగుడ,పెన్ పవర్ జూన్ 29:** ఇటీవల ప్రభుత్వము 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు వికలాంగులకు రేషన్ డిపోలకు రాకుండా వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ఈనెల 26 తారీకు నుంచి 30వ తేదీ వరకు ప్రకటించింది.వారి ఇంటి వద్దకు రేషన్ పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా గిరిజన రేషన్ డీలర్స్ లబ్ధిదారుల గ్రామానికి చేరుకొనుటకు సరైన రోడ్డు సౌకర్యం లేక పోవడం వల్ల కాలినడకన మూటలను మోసుకుంటూ కార్డుదారుని ఇంటికి చేరుకొనూటకు ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా గిరిజన రేషన్ డీలర్స్ ఇంటి వద్దకే రేషన్ అందించడం జరుగుతుంది.ఈ ప్రాంతాము లో పనిచేసే గిరిజన రేషన్ డీలర్స్ చాలాచాలని కమిషన్ తో కుటుంబ పోషణ సాగిస్తున్నారు . గిరిజన ప్రాంతం అంటే సముద్రమట్టానికి కొన్ని వందల కిలోమీటర్ల ఎత్తు లో ఒక ప్రత్యేక భౌగోలిక వాతావరణం కొండలు గుట్టలు లోయలు వాగులు వంకలతో ఏర్పడి ఉంటుంది.ఇలాంటి ప్రాంతంలో పనిచేసే రేషన్ డీలర్స్ కి ప్రత్యేక ప్యాకేజీ ఉంటుంది..ఒక గ్రామాన్ని నుండి ఇంకో గ్రామానికి చేరుకొనుటకు సౌకర్యం ఉండదు. అభివృద్ధికి ఆమడ దూరం ఉంటుంది. మైదాన ప్రాంతం వల్లే చేరుకోవటానికి బండి ఓ బైకు కారో వేసుకుని సింపుల్ సిటీగా చేరుకునే మైదాన ప్రాంతాలు కావు. ఉత్తరాఖండ్, ఝార?ండ్, అస్సాం వంటి రాష్ట్రాలలో కొండ ప్రాంతం కలిగి ఉండటం వల్ల అక్కడ పనిచేసే రేషన్ డీలర్స్ కి క్వింటాకు 350 రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తున్నాయి. అదే తరహా ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రాంతం లో పనిచేస్తున్న గిరిజన రేషన్ డీలర్స్ కి క్వింటాకు 350 రూపాయలు ఎందుకు ఇవ్వటం లేదు ఇలాంటి ప్రాంతాలలో పని చేసే ఉద్యోగులకు ఏజెన్సీ అలవెన్స్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పిస్తుంటాయి. గిరిజనులమైన చిన్న తరహా ఉద్యోగులను అలవెన్సులు భీమ సౌకర్యాలు ప్రభుత్వాలు ఎందుకు కల్పించడం లేదు. ఇకనైనా ప్రభుత్వాలు మేలుకొని గిరిజన ప్రాంతంలో పనిచేసే గిరిజన రేషన్ డీలర్స్ కి క్వింటకు 350 రూపాయలు తో పాటుగా ఉద్యోగ భద్రతతో పాటు ఏజెన్సీ అలవెన్స్ ఇన్సూరెన్స్ వంటివి కల్పించాలని రేషన్ డీలర్స్, యూనియన్ నాయకులు కోరుతున్నారు.

# కేసుబోయిన త్రినాథ్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్






**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 29 :** ఇటీవల కూటమి నాయకులు దాడిలో గాయపడిన పెదగాడి గ్రామ సర్పంచ్ కేసబోయిన లావణ్య భర్త, మాజీ ఎంపీటీసీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేసుబోయిన త్రినాథ్ ని పెదగాడిలో గల వాళ్ళ ఇంటికి వెళ్లి నేరుగా సీనియర్ నాయకులతో కలిసి పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పరామర్శించారు. అదీప్ రాజ్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు, గోరపల్లి సర్పంచ్ గోరపల్లి శ్రీను, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్, 95వ వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు

- అల్లూరి జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 29:-**చింతపల్లి ప్రగతి పథంలో ముందుకు కదలాలంటే, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఒకే తాటిపై నిలవాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి, నాగ వెంకట సాహిత్‌తో కలిసి చింతపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్, భవిష్యత్ చింతపల్లికి కీలకమైన నిర్ణయాలను వెల్లడించారు. రహదారి విస్తరణకు భూసమీకరణ, చింతపల్లి ప్రధాన రహదారిని 70 అడుగుల మేర విస్తరించాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ చెప్పారు. రహదారి మధ్య నుంచి ఇరువైపులా 35 అడుగుల చొప్పున స్థలం కేటాయించి, మరో ఐదు అడుగుల చొప్పున మురుగు కాలువల ఏర్పాటుకు వీలుగా భూసమీకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ విస్తరణతో చింతపల్లి భవిష్యత్తులో ఓ గొప్ప పర్యాటక కేంద్రంగా మారడమే కాకుండా, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో, వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గతంలో కొనుగోలు చేసిన భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి అవసరమైతే సివిల్ కోర్టుల ద్వారా పరిష్కారం పొందాలని మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల్లో, పోరంబోకు భూముల్లో ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ భూములు అక్రమాలకు గురికాకుండా రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రహదారి విస్తరణ కారణంగా దుకాణాలు కోల్పోయే గిరిజన పేదల ఆందోళనను కలెక్టర్ వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ప్రభుత్వం సమన్వయంతో అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ ఎంపీడీవో శ్రీనివాసరావు డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖరరావు, మండల సర్వేయర్ సుభాకర్, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, ఆర్ఎస్ఆర్ఐ బి. బాలరాజు దొర, ఆర్ఐ ఎం. కృష్ణమూర్తి, వీఆర్వో పండన్న, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ ఇప్పించండి మహాప్రభో

- గత పదేళ్ల నుండి పెన్షన్ నోచుకోని గిరిజనుడు.



**దుంబ్రిగుడ. పెన్ పవర్, జూన్ 28:** అల్లూరి జిల్లా దుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ గేదలబంద గ్రామానికి చెందిన పాంగి జిన్ను పక్ష వాతానికి గురై రెండు కాళ్ళు, ఒక చేయి పని చేయక పోవడంతో గత పదేళ్లుగా వీల్ చైర్ కే పరిమితమై అనేక ఇబ్బందులు పడుతున్నాడని విషయం తెలుసుకొని ఆ గ్రామానికి వెళ్లి వివరాలు తెలుసుకోవడం జరిగిందని వికలాంగుల పెన్షన్ కోసం అధికారులకు తెలిపిన ఎవరూ పట్టించుకోలేదని తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడానని తెలుపగ ఈ విషయాన్ని ఎంపిడిఓని అడుగగా తన దృష్టికి రాలేదని అన్నారని భారతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా కో –ఆర్డినేటర్ పి. విలియంకేరి తెలిపారు. అనంతరం పై వివరాలు అరకు ఎమ్మెల్యే, స్థానిక మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, వికలాంగుడికి వైద్యాధికారులు ఇచ్చిన మెడికల్ బోర్డు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుతో పాటు లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇవ్వడం జరిగిందని దీనిపై ఎంపిడిఓ స్పందించి మంజూరు చేస్తామని అన్నారు. అలాగే ఒక వీల్ చైర్ ఇవ్వాలని కోరడం జరిగిందని బిహెచ్ఆర్పి జిల్లా కో – ఆర్డినేటర్ విలియంకేరి తెలిపారు.

## ముంచంగిపుట్టు మండల సంస్థాగత టీడీపి ఎన్నికల అబ్జర్వర్‌గా వాడేలు పాండురాజు



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 29:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల క్రమంలో అరుకు నియోజకవర్గం ముంచంగిపుటు మండలానికి అబ్జర్వర్‌గా గూడెం కొత్త వీధి మండల క్లస్టర్ ఇంచార్జ్ వాడేలు పాండురాజును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ,"నాపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సంస్థాగత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను," అని అన్నారు. పార్టీ అభివృద్ధికి శ్రమించే కార్యకర్తలకు ఎప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని, అలాంటి కార్యకర్తల పోషణకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని పాండురాజు స్పష్టం చేశారు. ఇంతటి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే మరియు అరుకు నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరికు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేసే కార్యకర్తలకు ఇది మంచి ప్రోత్సాహమని ఆయన అన్నారు.

## 75 వ వార్డు వైసిపి నూతన అధ్యక్షుడుకి ఘన సన్మానం



**గాజువాక : పెన్ పవర్, జూన్ 29:** పెదగంట్యాడ 75 వ వార్డు గొందేసి శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరి గాజువాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్పుడిపరదేశి గారి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 75 వ వార్డు అధ్యక్షులుగా నూతనగా నియమితులైన గొందేసి శ్రీనివాస్ రెడ్డి సాల్వతో సత్కరించి ఘనంగా అభినందనలు తెలియజేయడం జరిగింది శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ అధికారులు ఉండేటప్పుడు కూడా వార్డ్ అధ్యక్షుడిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు వార్డులో చేపట్టడం జరిగింది ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నీ కూడా ప్రజల కంటే విధంగా కృషి చేశారు అలాగే ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం చేసే అవనీతి
అక్రమాలను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలు మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల అరికట్టాలని అన్నారు శ్రీనివాస్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు చేయాలని వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వార్డు అధ్యక్షతగా నియమించినందుకు వార్డ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతం చేస్తానని వార్డ్ అధ్యక్షుడు బుజ్జి గారు అన్నారు

ఈ కార్యక్రమంలో మార్పుడి పరదేశి, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, వంగలపూడి శ్రీను, పెద్దోడు కనకరాజు , పెట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి

- వైసిపి మండల అధ్యక్షులు, నియోజకవర్గ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు :బిడిజన అప్పారావు



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 29:** ఈనెల 30 సోమవారం పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వనున్నామని వైసిపి మండల అధ్యక్షులు, పాడేరు నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ జిల్లా అధ్యక్షులు బిడిజన అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... 7 డిమాండ్లతో కూడినటువంటి సమస్యలపై విచారణ జరిపించాలని కోరుతూ వినతి పత్రం జిల్లా కలెక్టర్ కు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... ఏడు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఆ కరపత్రంలో ఇలా పేర్కొన్నారు రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకాల్లో జరుగుతున్న అవినీతి పై కేంద్రం, ప్రభుత్వం, విచారణ చేయించాలి, ఎన్ ఆర్ ఈజీ ఎస్ చట్టం మేరకు ఉపాధి హామీ పనులు గ్రామ పంచాయతీల పంచాయతీల్లో ద్వారానే జరిపించాలి, కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి. సర్పంచులకు తల్లికి వందనం పథకాన్ని తక్షణమే వర్తింప చేయాలి. కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు కమిషన్ విడుదల చేసిన నిధులు1.150 కోట్లు స్థానిక సంస్థల తక్షణమే జమ చేయాలి, ఈ బిల్లుల చెల్లింపుల్లో రాజకీయ జోక్యం నివారించాలి, రాజ్యాంగం లోని ఆర్టికల్ 73,74 సవరణ మేరకు సర్పంచులకు ఉన్న అధికారాలు అమలు చెయ్యాలి. జీవో ఎం ఎస్ నెంబర్11 ను రద్దు పరిచి గాలిలో ఉన్న 1.350 పంచాయితీల్లో సెక్రెటరీలకు పోస్టింగులు ఇచ్చి పది నెలలు పెండింగ్ ఉన్న జీతాలను విడుదల చేయాలి. కూటమి ప్రభుత్వం హామీ మేరకు గ్రామాల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను సంస్థల ఖాతాల్లో జమ చేయాలి. సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ,లను గౌరవ వేతనాలను వెంటనే పెంచాలి, ప్రస్తుతం అమల్లో ఉన్న గౌరవ వేతనాలను సకాలంలో చెల్లించాలి. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ అచ్యుత్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేగేటి ముసలి నాయుడు, వైసిపి నాయకులు ఉల్లి రామ్మూర్తి, నర్సి కిరణ్, కాకరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానం కబ్జా చేసిన ఎమ్ వి వి అండ్ ఎంకే పార్క్ అధినేత పై చర్యలు తీసుకోవాలి



- మంత్రికి వినతి పత్రం అందజేత

**గాజువాక: పెన్ పవర్, జూన్ 29:** విజయవాడ లో మంత్రి పొంగునూరు నారాయణను కలిసి పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న భూ కబ్జా లపై ఉక్కు పాదం వేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం వినతి పత్రం అందజేశారు.

ఎమ్ వి వి అండ్ ఎంకే పార్క్ అధినేత మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి 86 మరియు 87 వ వార్డ్ లో ఉన్న స్మశాన వాటికను కబ్జా చేసి సుమారు 30 అడుగుల వేడెల్పు, 600 మీటర్ల పొడవు ఆక్రమించారని, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం విజయవాడ లో మంత్రి పొంగునూరు నారాయణ కు వినతి పత్రం అందజేశారు.

. ఈ సందర్భంగా ఎంవివి ఎండ్ ఎంకే పార్క్ నిర్మాణంలో అవకతవకులు ఉన్నాయని గత ప్రభుత్వ హయాంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు ఉన్న టిడిపి ప్రభుత్వ హయాంలో కబ్జాదారులపై
చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడే విధంగా కృషి చేయాలని కోరారు.

## గాజువాక నియోజకవర్గం 86వ వార్డులో వైసీపీ అవుట్



**గాజువాక: పెన్ పవర్, జూన్ 29:** ఉత్తరాంధ్రలో వైస్సార్సీపీ పార్టీ కోసం మొదటి నుండి శ్రమించిన కమ్మ సామజిక వర్గంకి చెందిన దామ సుబ్బారావు రాజకీయ ప్రయాణం ఎటువైపు అని చర్చ వాడిగా వేడిగా సాగుతోంది
ఉత్తరాంధ్ర వైసీపీలో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏడాదిగా 86వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దామ సుబ్బారావు తీవ్ర మనస్థాపన చెంది వైసీపీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్నానని 86 వ వార్డు లో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన తెలిపారు. వైసీపీ ఆవిర్భవ దినోత్సవ నుండి వైసిపి చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కార్యక్రమాలను ప్రజలోకి తీసుకోని వెళ్లి విజయవంతంగా నడిపించానని, కానీ పార్టీ అధిష్టానం తనని రోడ్డుపై విడిచిపెట్టిందని కార్యకర్తల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ సీఈసి సభ్యునిగా , జిల్లా ఉపాధ్యక్షుడుగా ,రాష్ట్ర అదనపు కార్యదర్శి లాంటి పదవి భాధ్యత నిర్వహించనాన్ని అన్నారు. కానీ వైసీపీ అధిష్టానం తనకు కనీసం గుర్తింపు ఇవ్వలేదు అని వైసీపీ అభివృద్ధికి 86వ వార్డులోనే కాకుండ ఉత్తరాంధ్రలో వైసీపీ బలోపేతానికి కృషి చేశాన్ని, తనకు ఉన్నా వ్యాపారాలను పక్కన పెట్టి వైసీపీ బలోపేతనికి, ఆర్థికంగా, అనుచరులు, అభిమానులతో విశేషంగా కృషి చేశానాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో టీడీపీ కార్పొరేటర్ కుమారుడికి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పదవినిచ్చి తనను కించపరిచారు అని, కార్పొరేషన్ ఎన్నికలలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఇక్కడ టీడీపీ అభ్యర్థితో చేతులు కలిపి తన ఓటమికి కారకులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ నాయకుల నుండి ఘోర పరాభవాలు ఎదురుకున్నాని అన్నారు. ప్రస్థతం రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్టు తెలిపారు. గడిచిన 15 ఏళ్లుగా 86వ వార్డులో తన వెంట నడిచిన క్యాడర్ కి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తను ఏదైనా రాజకీయ నిర్ణయం తీసుకున్నట్లయితే మళ్లీ తన అభిమానులతో చర్చించి, సంప్రదించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు శ్రీనివాస్ రాజు, మెడికల్ బాబు చిట్టి దేవుడు, చేగుంట శ్రీనివాస్, మాటూరి శ్రీను,వాడపల్లి రామచంద్ర రాజు,అల్లావుద్దీన్ నిర్మల శ్రీనివాస్, పట్నాయక్ తదితరులు, దామ వెంట వైసీపీతో నడిచిన కార్యకర్తలు, దామ అభిమానులు, శ్రేయభిలాషులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా బస్కి రహదారి.





- నాణ్యత ప్రమాణాలు కరువైన బస్కీ తారు రోడ్డు నిర్మాణం.
- గుత్తేదారుడు ఇష్టరాజ్యం. అధికారుల పర్యవేక్షణ లోపం.
- పెసా కార్యదర్శి పొద్దు బాలదేవ్.

**అరకులోయ పెన్ పవర్ 29:** మండలం మారుమూల బస్కి రోడ్డు ప్రమాదకరంగా నిర్లక్ష్యంగా నిర్మాణం. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గుత్తేదారు ఇష్టరాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారని సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడిందని పేసా కార్యదర్శి బాలదేవ్ ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు. సీసీ ర్యాంప్ వద్ద మట్టి తీసి బురద మయమైన రోడ్డును పరిశీలించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ నందిగూడ జంక్షన్ నుండి బస్కి వరకు రోడ్డు తారు రోడ్డు నిర్మాణం కోసం పంచాయితీ రాజ్ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ నిధులు 3 కోట్ల 30 లక్షలు మంజూరు చేశారని, ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ ద్వారా గుత్తేదారు రోడ్డు పనులు చేస్తున్నారని సీసీ ర్యాంపుల వద్ద మట్టి తీసి వదిలేశారని. వర్షాలకు కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొందని బస్కీ నుండి నందిగూడ జంక్షన్ వరకు
రోడ్డు పై తారు పూసి వదిలేశారని కొన్ని నెలల్లోనే పెచ్చులు ఊడిపోతాయని నాణ్యత లేని రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు పై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి నాణ్యమైన రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ప్రభుదాస్,హరి,చంటి,కొర్రా మత్యరాజు ధనేశ్వరావు పాల్గొన్నారు.

## ఎర్రవరం గ్రామంలో కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలి



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూన్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలానికి చెందిన జీకే వీధి పంచాయతీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో గత 55 ఏళ్లుగా నివసిస్తున్న గ్రామస్థులు కరెంట్ స్తంభాల కొరతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నాలుగు సార్లు సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు, గ్రామ ఉప సర్పంచ్ రాంబాబుకి సమాచారం అందించిన గ్రామ ప్రజలు, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఉప సర్పంచ్ లైన్మెన్‌లను గ్రామానికి తీసుకువచ్చి పరిశీలనలు నిర్వహించడమైంది. పరిశీలనలో భాగంగా, గ్రామంలో కొన్నిచోట్ల విద్యుత్ తీగలు రోడ్డు మీదకు కిందకు వాలిపోయి ప్రమాదాన్ని రిపడుతున్నట్లు గుర్తించారు. దీనిపై ఎలక్ట్రికల్ సిబ్బంది వెంటనే స్పందించి సర్వీస్ చేయాలని వైస్ సర్పంచ్ అధికారులను కోరారు. గ్రామస్థులకు న్యాయం జరుగేలా చర్యలు తీసుకుంటానని అధికారులకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు నెంబర్ నందుల రాజేశ్వరి, పేసా కమిటీ కార్యదర్శి వంతల జగన్రావుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు ఎందుకు ..?

మాజీ సర్పంచ్ చిన్నారావు,స్నేహితులు, సహోదరులు.



**అరకులోయ పెన్ పవర్ 29:** మండలం కేంద్రంలో పెదలబుడు మాజీ సర్పంచ్, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు నిర్మిస్తున్న హొటల్ (రిసార్ట్స్) నిర్మాణం పై రోజుకు ఏదో ఒక వార్త కథనం రాస్తూనే ఉన్నారనీ, ఇలా అనేక నిత్యం ఆరోపణలు చెయ్యడం పద్ధతికాదన్నారనీ స్థానికులు వారి సహోదరులు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రిసార్ట్స్ నిర్మాణం జరుగుతున్న భూమికి సంబంధించిన అన్ని రకాల అనుమతులు ఉన్నాయని. ఇదివరకే ఆయన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారనీ. తన అనుమతులు కూడా తెలియజేసి ఉన్నారనీ వారు తెలిపారు. గిరిజనేతరులు గిరిజన ప్రాంతంలో వచ్చి నిర్మాణం చేపట్టిన కనీసం అడగని కొంతమంది పాత్రికేయులు, గిరిజనుడుగా చిన్నారావు రిసార్ట్స్ అనుమతులతో కట్టుకుంటుంటే ఎందుకు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారో అర్థం కావడం లేదు. అనుమతులు లేకపోతే సంబంధిత అధికారులు నిర్మాణాన్ని అడ్డుకొంటారని, అనుమతులు ఉన్నందునే ఎటువంటి చర్యలు చేపట్టలేదనీ. కేవలం ఆయనను మానసికంగా హింసించడమే లక్ష్యంగా, రాజకీయంగా ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నమేనని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. గిరిజనులు ఎవరైనా అటువంటి నిర్మాణాలు చేపడితేనే గిరిజన యువతకు ఉపాధి కలుగుతుందని భావిస్తున్నానీ, గిరిజన నిరుద్యోగులు జీవనోపాధి కోసం పట్టణ ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడడమే కాకుండా, నిరుద్యోగులుగా కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారనీ. గిరిజన ప్రాంతంలో గిరిజనులు నిర్మించే లాడ్జిలు రిసార్ట్స్ ను గిరిజనులుగా ప్రోత్సహించాలనీ, వారిని అడ్డుకొని మానసికంగా బాధపెట్టడం ఎంతవరకు సమంజసం..? అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు
గొల్లోరి ప్రసాద్ (సుంకరమెట్ట), పొట్టంగి రాంప్రసాద్ (సొవ్వ), గుడివాడ ప్రకాష్ (చొంపి), వార్డు సభ్యుడు (కొత్తబల్లుగుడ),ధర్మనాయుడుడిసిఎమ్ఎస్ మెంబర్ సుక్రయ్య (చొంపి) స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు అప్పన్న, సోములు, రమేష్, చిన్నరావు, రాజు, గురుమూర్తి, సురేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఓ వేంద్ర త్రినాధరావు. దంపతులు ఆధ్వర్యంలో..





శ్రీ వైకుంతవాసునికి వరద పాయసం పోసిన దేవస్థానం పండితులు



**సింహాచలం, పెన్ పవర్, జూన్ 29 :** శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, శ్రీస్వామివారి కొండపైన ఉత్తరాన ఉన్న పర్వత శిఖరాన వెలసిన శ్రీవైకుంఠవాసుల మెట్ట మీద గల శ్రీ వైకుంఠ వాసునికి దేశంలో సంవృద్ధిగా వర్షాలు పడాలని, తద్వారా పంటల పండి, చెరువులు, బావులు నిండి, పుష్కలముగా భూగర్భ, జలలుతో దేశం సస్యశ్యామలంగా ఉండాలని, శ్రీ సింహాచలం కొండపైన వైకుంఠ నారాయణునకు వరద పాయసం పోయడం అనదిగా వస్తుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఇందులో భాగంగా నేడు సాంప్రదాయము ప్రకారము ఆలయ స్థానాచార్యులు డా. టి పి రాజగోపాల్ వారి ఆధ్వర్యంలో ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు సీతారామచార్యులు అర్చక స్వాములు ఉదయం 8.00ల నుండి విశ్వక్షేన పూజ, పుణ్యాహవాచనము, పంచకలస స్నపన పూర్వక అభిషేకము, విరాటపర్వం పారాయణం వరుణ మంత్రజపము, అనంతరము పాయస నివేదన తదుపరి వరదపాయసం వైకుంఠవాసుని వద్ద గల బండ పై పోయుట అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వారి దంపతులు సహాయకార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ శ్రీనివాసరావు పర్యవేక్షణ అధికారి రమణ ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో మోసాలపై బుద్ది చెప్పేందుకు జనం సిద్ధం

- ‘తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం’పై మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఫైర్
- తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు
- హామీల అమలులో ప్రజలకు మిగిలింది వెన్నుపోటు
- అవినీతితో జేబులు నింపుకుంటున్న కూటమి నేతలు
- ప్రజల గోడును గాలికి వదిలేసిన సీఎం చంద్రబాబు
- టీడీపీ నేతలకు చెప్పులు, చీపుర్లతో స్వాగతం లభిస్తుంది
- మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆగ్రహం

**తాడేపల్లి: పెన్ పవర్ జూన్ 29:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన మోసాలపై ‘తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమం కోసం వచ్చే టీడీపీ నేతలుకు తగిన విధంగా బుద్ది చెప్పేందుకు జనం సిద్దంగా ఉన్నారని వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు స్పష్టం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి, ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందుకు వెళుతున్నారని మండిపడ్డారు. ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేని అసమర్థ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది, ఇంటింటికీ వెళ్ళే టీడీపీ నేతలకు చెప్పులు, చీపుర్లతో స్వాగతం పలుకుతారని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...

అబద్ధాలకు నిలువెత్తు సాక్ష్యం చంద్రబాబు. 40 ఏళ్ల రాజకీయ జీవితాన్ని అబద్ధాలతో, ఎల్లో మీడియా బలంతోనే నడిపించాడు. మోసపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు. నందమూరి వారసులందర్నీ తొక్కేసి పార్టీని కబ్జా చేసిన మోసగాడు. ప్రజలను మాయమాటలతో మోసం చేయడంలో పీహెచ్‌డీ చేసిన వ్యక్తి ఆయన. నాడు వైయస్ జగన్ సీఎంగా వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలందర్నీ గడపగడపకు పంపించడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామా లేదా అని ఇంటింటికీ వెళ్లి అడిగిన ఘనత మాది. ఇంటింటికీ అందించిన లబ్ధితో కూడిన పేపర్‌ను వారికి అందజేసి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మీద ప్రజలు ఎంతో సంతృప్తిని వెలిబుచ్చారు. కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ‘తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని చిత్తశుద్ధితో అమలు చేసింది లేదు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఏం చెప్పుకుంటారు? 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారని చెప్పుకుంటూ 99 శాతం ప్రజలను వంచన చేశారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఏడాది పాలన పూర్తయిన తర్వాత కూడా ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులను మహిళలు చెప్పులు, చీపుర్లతో తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.

**సాక్షి మీడియాతోనే ప్రజల్లోకి వాస్తవాలు**

2014-19 మధ్య మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ హామీని పూర్తిగా అమలు చేయకపోగా టీడీపీ వెబ్‌సైట్ నుంచి ఏకంగా మేనిఫెస్టోనే మాయం చేసేశారు. విభజన హామీలు నెరవేర్చలేదు. 2018 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చెప్పి దగా చేశారు. ప్రత్యేక హోదా పేరెత్తితో కేసులు పెట్టి వేధించారు. అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో ప్రజలను భ్రమల్లో ముంచారు. ఆ ఐదేళ్లు బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిసి ఎలాగైతే ప్రజలను మోసం చేశారో ఇప్పుడు కూడా అదే పాలనను పునరావృతం చేస్తున్నారు. రైతుల ఆత్మహత్యల్లో, మహిళల మీద అత్యాచారాల్లో దేశంలోనే ఏపీని మొదటిస్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుది. ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని స్వేచ్ఛగా అబద్ధాలను ప్రచారం చేసుకున్నారు. సాక్షి మీడియాతో ద్వారా ప్రజల్లోకి ఎప్పటికప్పుడు నిజాలు తెలుస్తుండటంతో ఈ ప్రభుత్వం ఓర్వలేకపోతోంది. సాక్షి మీడియా, సోషల్ మీడియా లేకపోతే కూటమి నాయకుల అరాచకాలు, వాస్తవాలు ప్రజలకు తెలిసేవే కావు.

**ఆ కేసులన్నీ ఏమయ్యాయి?**

ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ సీఎం వైయస్ జగన్ ప్రెస్‌మీట్ పెట్టి ఆధారాలతో సహా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే, వాటికి సమాధానం చెప్పుకోలేక ఈ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌ను నమ్ముకుంటోంది. వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి వేధించడం ద్వారా ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తోంది. సమయం సందర్భం లేకుండా వివేకానందరెడ్డి మర్డర్, కోడి కత్తి కేసులు అంటూ అవహేళనగా మాట్లాడుతున్నారు. వివేకా హత్య కేసులో సునీతకి చంద్రబాబు ఏం న్యాయం చేశాడు? ప్రతిపక్ష నేత వైయస్ జగన్ మీద కోడి కత్తి దాడి చంద్రబాబు హయాంలోనే జరిగింది. ఇప్పుడు కూడా చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయింది. ఈ కేసులో ఆయన ఏం తేల్చారో ప్రజలకు సమాధానం చెప్పాలి కదా. వైయస్ జగన్ సీఎంగా ఉండగా ఆయన మీద జరిగిన రాళ్ల దాడి వాస్తవం కాదా? నిందితుల మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం చంద్రబాబుకి తెలియదా? ఆ కేసును దర్యాప్తు చేయించి నిందితులెవరో చంద్రబాబే ప్రజలకు చెప్పొచ్చు కదా. వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో సఫారీ వాహనం ఢీకొని సింగయ్య అనే వ్యక్తి మరణించాడని ఎస్పీ స్వయంగా ప్రకటించారు. దాన్ని ఎలాగైనా ప్రతిపక్ష నేతకు అంటగట్టాలనే కుట్రతో ఏఐ టెక్నాలజీతో వీడియో తయారు చేసి బురదజల్లడం వాస్తవం కాదా? సింగయ్య మరణానికి ముమ్మాటికీ కారణం చంద్రబాబే. వైయస్ జగన్ పర్యటనకు పోలీసులు సరైన భద్రత కల్పించి ఉంటే ఈ ప్రమాదం జరిగేదే కాదు. వైయస్ జగన్ పర్యటనలకు వస్తున్న జనాన్ని చూసి చంద్రబాబుకి భయం పట్టుకుంది. పాస్టర్ ప్రవీణ్ మరణం హత్య లేక ప్రమాదమా అనే అనుమానాలు ఇప్పటికే ప్రజల్లో అలాగే ఉన్నాయి. డైవర్షన్ పాలిటిక్స్ కోసం చంద్రబాబు సృష్టించిన తిరుపతి లడ్డూ వివాదం ఆయన కుటుంబాన్ని వదలదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడితప్పాయి. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం మీద దాడులు చేయిస్తున్నారు.

**దారుణాలకు మూల్యం చెల్లించక తప్పదు**

వైయస్ జగన్ సీఎంగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ఏడాదిలోనే నిర్వీర్యం చేశారు. విద్య, వైద్య రంగాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. బకాయిలు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకం అమలు కావడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువులకు దూరమయ్యేలా చేస్తున్నారు. ‘తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం’ పేరుతో ఇంటింటికీ వెళితే వీటన్నింటికీ సమాధానం చెప్పడానికి టీడీపీ నాయకులు సిద్ధంగా ఉండాలి. కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ప్రాణాలే తీసినా మా పోరాటం ఆపేది లేదు. ఈ మోసకారి ప్రభుత్వాన్ని గద్దె దింపేదాకా విశ్రమించేది లేదు. వైయస్ జగన్ ని సీఎం కాకుండా ఈ అక్రమ కేసులు, పోలీసు లాఠీలు ఆపలేవు. వైయస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక చేసిన దారుణాలన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని గ్రహించాలి.

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అరెస్ట్

**అనంతపురం: పెన్ పవర్ జూన్ 29:** కూటమి ప్రభుత్వంలో వైయస్ఆర్‌సీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పలువురు నేతలపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయిస్తున్న తరుణంలో.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కుట్రకు దిగింది. బలవంతంగా అరెస్ట్ చేయించింది.

ఏడాది తర్వాత పెద్దారెడ్డి తాడిపత్రిలోని తన నివాసానికి వెళ్లారు. అయితే, పెద్దారెడ్డి రాకపై సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం ఉదయం తాడిపత్రిలోని తన నివాసంలో బలవంతంగా అరెస్ట్ చేశారు. తాడిపత్రిలో ఉండరాదంటూ ఆంక్షలు విధించారు. అనంతరం, రహస్య ప్రాంతానికి తరలించగా.. ఇప్పటికే పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లొచ్చన్న హైకోర్టు అనుమతిచ్చిన విషయాన్ని పోలీసులకు పెద్దారెడ్డి గుర్తు చేశారు. దీంతో చేసేది లేక పెద్దారెడ్డిని అనంతపురం తరలించారు.

**నా ఇంటికి నేను వెళితే పోలీసులకు ఇబ్బంది ఏంటి?**

అనంతపురం రాంనగర్‌లో తన నివాసంలో పెద్దారెడ్డిని వదిలి పెట్టారు. ఈ ఘటనలో పోలీసుల తీరుపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. నేను తాడిపత్రి వెళ్లొచ్చని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నా ఇంటికి నేను వెళితే పోలీసులకు ఇబ్బంది ఏంటి?. పోలీసులకు జేసీ ప్రభాకర్ రెడ్డి అనుమతి కావాలా?. తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ ప్రభాకర్ రెడ్డి గూండాగిరిని ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొంటా. జేసీ ప్రభాకర్ రెడ్డి దౌర్జన్యాలను పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు గుప్పించారు. మరోవైపు పెద్దారెడ్డిపై దాడి చేసేందుకు జేసీ వర్గీయులు సమాయత్తం కావడంతో తాడిపత్రిలో ఉద్రిక్తత నెలకొంది.

అంతకుముందు, పెద్దారెడ్డి ఇంటిని కూల్చివేతకు కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడింది. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదుతో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిని కూల్చివేసేలా మునిసిపల్ అధికారులు కొలతలు తీసుకున్నారు.

మునిసిపల్ అధికారులు తన ఇంటి కొలతలు తీసుకున్నారనే సమాచారంతో పెద్దారెడ్డి తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చారు. అదే సమయంలో పెద్దారెడ్డిపై దాడులు చేసేందుకు టీడీపీ నేతలు సిద్ధమయ్యారు.

కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడుగు పెట్ట నివ్వడం లేదు. అడుగడుగునా కూటమి నేతలు అడ్డు తగులుతున్నారు. ఈ క్రమంలో తాడిపత్రి వెళ్లేందుకు పెద్దారెడ్డి హైకోర్టులో అనుమతి తీసుకున్నారు. అయినప్పటికీ కూటమి నేతలు పదేపదే బెదిరింపులు, దాడులతో కక్ష సాధింపు చర్యలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీంతో పెద్దారెడ్డి మరోమారు హైకోర్టులో కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు.

# ‘తాడిపత్రిలో ఆటవిక రాజ్యం’

**పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం**
**వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం: పెన్ పవర్ జూన్ 29:** తాడిపత్రిలో ఆటవిక రాజ్యం నడుస్తోందని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల వైఖరి మారకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు.

వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..‘కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. పెద్దారెడ్డికి తగిన భద్రత కల్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలు వచ్చి రెండు మాసాలైనా పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. ఈరోజు ఉదయం తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం. పోలీసులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించటం లేదు.

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లొద్దని ఏవైనా ఆదేశాలు ఉన్నాయా?. మాజీ ఎమ్మెల్యేని తాడిపత్రిలోకి అనుమతించకపోవడం ఏం న్యాయం?. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం దుర్మార్గం. పోలీసుల వైఖరి మారకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం’ అని హెచ్చరించారు.

## ఆషాడం మాసం అమ్మవారికి సారే:సమర్పించిన
# మూడెడ్ల రమ రమేష్ దంపతులు

భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సారే ఊరేగింపు తరలివచ్చిన ప్రజలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 29:** ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించిన ప్రజలు.తూర్పు నియోజకవర్గం 12వ వార్డు రాజీవ్ నగర్ లో ప్రతిఏటా మూడెడ్ల రమా రమేష్ దంపతుల ఆధ్వర్యం లోఆషాడ మాసంలో అమ్మవారికిసారేసమర్పించడం అలవాయితీగా వస్తుంది. దానిలో భాగంగానే ఆదివారం ఆరిలోవ కాలనీ లక్ష్మీ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక దుర్గాదేవి అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్దకు రాజీవ్ నగర్,కనకదుర్గ నగర్ ప్రజాశాంతి నగర్ ప్రజలు సమీప ప్రాంతాల మీదుగా అమ్మవారికి సారెను ఊరేగింపుతో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి సారె ను సమర్పించారు అనంతరం గోత్రనామాలతో పూజలు, కలశాలతో అమ్మవారికి అభిషేకం చేసారు అనంతరం భక్తులు తీసుకుని వచ్చిన సారె ను పూజ అనంతరం సమీప ప్రాంత ప్రజల ఇంటికి వెళ్లి ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమం లో ఆలయ అర్చకులు ప్రకాష్. లక్ష్మీ నగర్ గ్రామ అధ్యక్షులు ఆలయ కమిటీ బేతా దుర్గారావు ధనరాజు తులసి దేవుడు. తదితరులు పాల్గొన్నారు

# గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- రహదారి నిర్మాణానికి 11లక్షల రూపాయల నిధులు కేటాయించిన ప్రభుత్వం.
- ఏనుగూరాయి పంచాయితి సర్పంచ్ శిరగం నరసింగరావు.
- సుజనకోట సెగ్మెంట్ ఎంపిటిసి సుబ్బలక్ష్మి. వైసిపి నేత సురేష్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్29.** మండలంలో గల జర్రెల పంచాయతీ, బొడ్డగొంది గ్రామం నుండి ఏనుగురాయి పంచాయతీ కీమ్మలమామిడి గ్రామం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఏనుగురాయి సర్పంచ్ శిరగం నరసింగరావు, సుజనకోట సెగ్మెంట్ ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైసిపి నేత సురేష్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు1.5 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి 11లక్షల నిధులు ప్రభుత్వం కేటాయించిందన్నారు. రహదారిలేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడేవారన్నారు. గ్రామంలో ప్రభుత్వం నుంచి ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. పిల్లలు బడికి వెళ్ళడానికి రహదారి లేక చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందనీ, రోడ్డు శంకుస్థాపన చేయడం వల్ల ఆ గ్రామస్తులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రహదారి నిర్మాణానికి చొరవ చూపిన ప్రజాప్రతినిధులకు 1గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాందాస్, కామేష్ ,త్రినాథ్, జానకమ్మ, నీలాంబరం, శేఖర్,శ్యామ్, గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# టార్పాలినులు పంపిణి

ఎఫ్ పీ ఓ డైరెక్టర్ ఇంద్ర రాణి.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 29 :-** లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వారా అందజేసిన టార్పాలిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల ఎఫ్ పి ఓ డైరెక్టర్ కూడా ఇంద్ర రాణి అన్నారు. ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ వారి సహకారంతో అందచేసిన టార్పాలిన్ లను సొసైటీలో సభ్యులు గా ఉన్న ఎస్. సి రైతు సభ్యులకు బోర్డు సభ్యుల సమక్షంలో ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘంలో సభ్యులుగా ఉన్నటువంటి ఎస్ సీ రైతులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లో చేరుట వలన నాబార్డ్ మరియు భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ వంటి సంస్థల ద్వారా అందించు పథకాలు వినియోగించు కోవచ్చని సూచించారు. అదే క్రమంలో రైతులు పండిచిన పంటలను నేరుగా అమ్మకుండా విలువు జోడింపు చేసి అమ్మకాలు చేయడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చున్నారు ఈ ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించి ఆసక్తి గల రైతులు సంఘంలో సభ్యులు గా చేరితే ప్రయోజనాలు పొందవచ్చని చెప్పారు. చిరుధాన్య విత్తనాలైన కొర్రలు, చోళు ్ళ,సామెలు, జొన్నలు కూడా అందుబాటులో వున్నాయని, కావలసిన రైతు ఉచితం పొందాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు